# ప్రజాజ్యోతి
# ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 6 | జూలై | 2025 | పేజీలు: 6




## నూరు శాతం బొగ్గు రవాణా సాధించిన సింగరేణి

- ఈ నెలలో కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ కు భూమి పూజ
- ఏరియా జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం

6

# ప్రతి పోలీసుకు క్రమశిక్షణ, సమయపాలన తప్పని సరి



- ప్రతి ఒక్కరూ యూనిఫామ్ కు ఉన్న గౌరవాన్ని పెంచే విధంగా విధులను నిర్వర్తించాలి
- సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ, శారీరక దృఢ త్వాన్ని కలిగి ఉండాలి
- చట్టం అందరికీ ఒకేలా ఉంటుం ది, చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే
- విధులలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించ వద్దు
- ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ పరేడ్
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

6

### పోడు రైతుల జోలికి వస్తే ...

# ఎంతకైనా తెగిస్తాం

అమాయకులను ఇబ్బందులు పెడితే సహించబోము: ఎమ్మెల్యే అనిల్ జాదవ్

6



MAZHAR BRS



## ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 5 (ప్రజాజ్యోతి ):** పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిదని మొక్కలు నాటి పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు శనివారం నిర్మల్ పట్టణంలోని దివ్య నగర్ పార్కులో ప్రత్యేక కార్యక్రమాన్ని

..మిగతా 2లో

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

మొదటి పేజీ తరువాయి...



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు, మహిళలు, కాలనీ వాసులతో కలిసి జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరిది బాధ్యతగా మొక్కలు నాటడమే కాదు, వాటిని రక్షించడంలో కూడా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని, క్రమం తప్పకుండా నీరు పోయాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం భాగ్యనగర్, శాంతినగర్ ప్రాంతాల్లోని పార్కులను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఉపయోగించని పార్కులను అభివృద్ధి చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి పి. రామారావు, నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, బైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, మెప్మా పీడీ సుభాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ కార్మికులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు కట్టడానికే కమాను నిర్మాణమా



**చెన్నూరు, జులై 05(ప్రజాజ్యోతి):** చెన్నూరు ప్రధాన రహదారిలో లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన మున్సిపల్ కమానుపై కాంగ్రెస్ నేతల ఫ్లెక్సీలు కట్టడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ బోర్డు ఏర్పాటుకై నిర్మించిన కమానుకు ఫ్లెక్సీలు కట్టడం ఏంటని, కాంగ్రెస్ నేతలు ప్రచార నిమిత్తం కట్టిన ఫ్లెక్సీలు ప్రమాదకరంగా కానొస్తున్నా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం బీఆర్ఎస్ నేతలు మున్సిపాలిటీ గోడలపై ప్రచార నిమిత్తం రాయించిన రాతలపై సున్నం వేయించిన అధికారులు మున్సిపాలిటీ బోర్డు ఏర్పాటు కోసం నిర్మించిన కమానుకు కాంగ్రెస్ నేతలు కట్టిన ఫ్లెక్సీలను తొలగించాలని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## బాదిత కుటుంబ సభ్యుల ను పరామర్శించిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ బ్యూరో జులై 5, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా మావలకు చెందిన స్వామి కుమార్తె వినూత్న, కుమారుడు విధాత్‌లు సైకిల్ మీద వెళుతుండగా ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బాధిత కుటుంబాన్ని పరామ ర్శించి ధైర్యం చెప్పారు. తన ప్రగాఢ సానుభూతి తెలియజే శారు. నీటి గుంతలో ఇద్దరు చి న్నారులు మృతి చెందడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు.

# భూ అక్రమాలపై 9 మంది పై కేసు నమోదు

- ఐదుగురి అరెస్ట్, రిమాండ్
- భూ అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసు యంత్రాంగం
- బాధితులు ఎలాంటి సమస్య లున్నా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించండి
- ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో జులై 5, (ప్రజా జ్యోతి):** భూ అక్రమాలకు పాల్పడిన 9 మంది పై కేసు నమోదు చేసి ఐ దుగురుని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లాలో భూ అక్రమాలపై ఉక్కుపాదం మోపు తు న్నామని ఆయన పేర్కొన్నారు. బాధితులు ఎలాంటి సమస్య లున్నా జిల్లా పోలీసు యంత్రంగాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. పత్రాలు ఫోర్జరీ, దోపిడీ రాకెట్ నిర్వహించే ము ఠా సభ్యులను అరెస్ట్ చేసి రి మాండ్ పంపినట్లు ఆయన పేర్కొన్నారు. నిందితులకు సహ కరించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్, రెవెన్యూ ఆఫీసర్లపై కూడా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. పైక్ రా వు ఆనంద్,సద్దాం హుస్సేన్ (డ్రైవర్) షేక్ షాదుల్లా, బోడ కుంట రాజు, అజీముద్దీన్ ఏ షేక్ అజీ ముద్దీన్ లతో పాటు పరారీలో నింది తులు సంతోష్ ఎంపీటీసీ, మనోహర్,షాబానా బేగం, హీనా అంజుమ్‌లు సాగిస్తున్న ఖానాపూర్ ప్రాంతంలో జరుగుతున్న భూ కబ్జా, ఫోర్జరీ బెదిరింపుల రాకెట్‌ను మావలా పోలీసులు ఛేదించారు. భూమి పత్రాలను ఫోర్జరీ చేసి, ప్లాట్లను అక్రమంగా ఆక్రమించి, డబ్బు డిమాండ్ చేస్తూ నిజమై న ఆస్తి యజమానులను బెదిరి స్తున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. 2009 లో జనకొండ పోసాని కొనుగోలు చే సిన ప్లాట్లను నిందితులు తప్పుడు పత్రాలతో ఆక్ర మించారు. మున్సిపల్ అధికారులను మోసం చేసి ఇంటి నంబర్లను పొందారు. జూలై 17, 2023న ఫిర్యాది నుండి రూ.1,00,000 వసూలు చేసి, తప్పుడు ప్రభు త్వ భూమి పత్రాలను అప్పగించారు. ఈ ముఠా ఖాళీ ప్లాట్ల ను గుర్తించి, నకిలీ పత్రాలు సృష్టించి "సులభంగా డబ్బు సం పాదించడం" అలవాటు చేసు కున్నారని విచారణలో తేలిం దని అన్నారు.పోలీసులు ద ర్యాప్తు చేసి, తప్పుడు ఇంటి నంబర్లు, ప్రభుత్వ భూమికి సం బంధించిన నకిలీ పత్రాలను ధృవీకరించారు. జూలై 4, 202 5న ఐదుగురు నిందితులను పై క్ రావు ఆనంద్, సద్దాం, షేక్ షాదుల్లా, బోడ కుంట్ల రాజు, షేక్ అజీముద్దీన్ లను అరెస్టు చేశారు. వీరంతా నేరాన్ని అంగీకరించారు. అరెస్టు అయిన నిందితులను 15 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. మిగిలిన నలుగురు నిందితులు సంతోష్ ఎంపీటీసీ, మ నోహర్, షాబానా బేగం, హీనా అంజుమ్‌లు పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇటు వంటి మోస పూరిత కార్యక లాపాల పట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్లా ట్ హౌస్ నెంబర్ కు సహకరించిన మున్సిపల్ సిబ్బంది, రెవె న్యూ ఇన్స్పెక్టర్ సుదర్శన్, రెవెన్యూ ఆఫీసర్ జాదవ్ కృష్ణల పై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో మావల ఎస్‌హెచ్‌ఓ సీఐ స్వామి, ఎస్సై ముజాహిద్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలి



రిజర్వేషన్ల కోటాలో పోస్టులను భర్తీ చేయాలి
బక్కి వెంకటయ్య తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్

**ఆదిలాబాద్ బ్యూరో జులై 5, (ప్రజాజ్యోతి):** నిజామాబాద్ లోని ది డిస్టిక్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై సమీక్ష సమావేశం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెం కటయ్య ఆధ్వర్యంలో ని ర్వ హించారు.ఈ సమావేశంలో చైర్మన్ వెంకటయ్య మాట్లాడు తూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు రిజర్వేషన్లు తప్పనిసరిగా అ మలు చేయాలని, రిజర్వేషన్ల కోటాల పోస్టులను భర్తీ చేయా లని చైర్మన్ వెంకటయ్య ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగాల లో ఎస్సీ, ఎస్టీ లకు తగిన ప్రా తినిధ్యం కల్పించాలని అన్నా రు. సమీక్ష సమావేశం అనంత రం చైర్మన్ వెంకటయ్యని సన్మా నించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో చైర్మ న్ వెంకటయ్య తో పాటు కమి షన్ సభ్యురాలు కుస్రం నీలా దే వి, బ్యాంకు యజ మాన్యం, ఇ తర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**బెల్లంపల్లి, జూలై 05(ప్రజాజ్యోతి) :** రామగుండం కమిషనర్ ఆఫ్ డీసీపీ పోలీస్ మరియు మంచిర్యాల ఆదేశాల మేరకు కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిగూడెం గ్రామంలో శనివారం రోజున మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మందమర్రి సర్కిల్ ఎస్ఐలు మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిబ్బందితో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలతో మాట్లాడడం జరిగింది. వాహన పత్రాలు సరిగా లేని 25బైక్ లను, 3 బైక్ లను సిజ్ చేయడం జరిగింది మరియు గుడుంబా అమ్ముతున్న ఒక వ్యక్తి వద్ద రెండున్నర లీటర్లు స్వాధీన పరుచుకుని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి అప్పజెప్పడమైనది మరియు రెండు బెల్ట్ షాపులో లిక్కర్ ను స్వాధీనం కేసు నమోదు చేయడం జరిగింది,ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపి రవికుమార్ మాట్లాడుతూ.... నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , గ్రామలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబందించిన పూర్తి సమాచారం తీసుకోవాలి అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఏవైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్



కాల్స్, మెసెజ్ లకు, వాట్సాప్ కాల్స్ కు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. యువత మత్తుపదార్థాలైన గంజాయి సేవించడం వల్ల నిర్వీర్యం అవుతుందని, ఎవరైన గుడుంబా తయారుచేసిన అమ్మిన వాళ్లపైన కేసులు నమోదు చేయబడతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, దేవపూర్ ఎస్సై, మందమరి ఎస్సై, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఫోర్స్ మరియు మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మిషన్ భగీరథను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి

## స్వచ్ఛత - పచ్చదనం - ఆరోగ్యంపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ,జూలై 5 ,( ప్రజాజ్యోతి ): రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో శానిటేషన్, మిషన్ భగీరథ, వనమహోత్సవం, సీజనల్ వ్యాధుల నివారణ వంటి కీలక అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథను మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఎక్కడైనా నీటి సరఫరాలో ఆటంకం ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి గ్రామంలో శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తడి-పొడి చెత్త వేరు చేసి శాస్త్రీయంగా నిర్వహించాలన్నారు. వనమహోత్సవంను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించా లన్నారు.



ఒక వ్యక్తి ,ఒక మొక్క అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో నీటి సరఫరా, శానిటేషన్, మొక్కల నాటింపు కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి లక్ష్యాలు సాధిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ, మిషన్ భగీరథ పనుల పురోగతిపై ప్రతివారం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో శానిటేషన్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, మొక్కల సంరక్షణకు గ్రామస్థాయిలో బాధ్యతలు అప్పగించాలన్నారు. పరిశుభ్రత, మంచి నీటి వినియోగం, పచ్చదనం పెంపుతో ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో గోవింద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీఆర్డీఓ నాగవర్ధన్, అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన మాజీ ఎంపీ సోయం బాపూరావు



ఆదిలాబాద్ బ్యూరో జూలై 5, (ప్రజా జ్యోతి): రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మాజీ ఎంపీ సోయం బాపూ రావు హైదరాబాద్‌లోని మంత్రి చాం బర్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మా నించి సత్కరించారు. అనంతరం బోథ్ నియోజకవర్గానికి అదనంగా 500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చెయ్యాలని మాజీ ఎంపీ సోయం బాపూరావు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. దీంతో మంత్రి పొంగులేటికి రాష్ట్ర ప్రభుత్వానికి బోథ్ నియోజవర్గ ప్రజల తరపున బాపూరావు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సోయం బాపూరావు కుమారుడు సోయంవెంకటేష్ ఉన్నారు.

# కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్ ప్రారంభం



వాంకిడి,జూలై 05( ప్రజా జ్యోతి): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రానికి చెందిన చునార్కార్ కిషన్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన లక్ష్మి కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్ ని శనివారం భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, వాంకిడి మండల భారతీయ బౌద్ధమసభ అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం బుద్ద త్రిశరణ్, పంచశీల, బుద్ధ వందన, దమ్మ వందన,సంఘ వందన చేసి ఈ ఇనిస్టూట్ బాగా నడవాలని మనసార కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకులు పాండుజి జాదే,చునార్కర్ కిషన్ దంపతులు, అమ్మానాన్న,వారి కుటుంబ సభ్యులు ,బుద్ధ సంఘం, అంబేద్కర్ సంఘం నాయకులు రోషన్, విలాస్ అరుణ్ ,కోబ్రగడే,రమేష్ డోంగ్రే, కోబ్రగడే జైభీం,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం సమృద్ధిని సాధించాలి

- స్వయం ఉపాధితో ఆర్థిక తోడ్పాటు
- ఆర్థిక క్రమశిక్షణకు నిజమైన చిరునామా మహిళలే
- బోథ్, ఎంపీడీవో ఎల్ రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్.

బోథ్, జూలై 5 (ప్రజాజ్యోతి) : మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని ఎంపీడీవో ఎల్ రమేష్ ఎస్సై ఎల్ ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోథ్ మండల కేంద్రంలోని మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమానికి ఎంపీడీవో ఎల్ రమేష్,ఎస్సై ఎల్ ప్రవీణ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం



వారు మాట్లాడుతూ ఇలాంటి ఉపాధి కార్యక్రమాలతో మహిళలకు జీవనోపాధి లభిస్తుందని తెలిపారు. దీంతో జీవితంలో ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించవచ్చని చెప్పారు. ఇంటికి ఇల్లాలే దీపమని, ఆర్థిక క్రమశిక్షణకు నిజమైన చిరునామా మహి ళలే అని తెలిపారు. మహిళా మణులు ఎది గితే ఆ కుటుంబాలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే అగ్ని వీర్ ఆర్మీ పరీక్షలో ప్రతిభ కనబరిచిన ఆకాష్ ను అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ, అతుల్ కుమార్, ఏడిసిసి బ్యాంక్ మేనేజర్ శైలజ, ఈవో అంజయ్య, ఫ్రెండ్స్ క్లబ్ చైర్మన్ సురేష్ వైద్య, వీడిసి కమిటీ చైర్మన్ అల్లకొండ పోతన్న, దుర్గా కమిటీ అధ్యక్షుడు పాలిక్ రమేష్, మాసం అనిల్ కుమార్, ట్రైనర్ శ్రీజ, భోజన్న పడిగెల, కాంద్రేగుల రాజశేఖర్, నితిన్, వినోద్, వినీల్, మిట్టు, బంటి, తదితరులు పాల్గొన్నారు.

- ప్రభుత్వ పలు శాఖల నకిలీ పత్రాలు, స్టాంపులు, సంతకాల స్టాంపులు స్వాధీనం
- ప్రజలను మోసగిస్తున్న నిందితులు
- ఇప్పటివరకు ఎన్నో డాక్యుమెంట్ల సృష్టి
- తండ్రి కొడుకుల పై కేసు నమోదు, ఒకరి అరెస్ట్ విచారణ
- కంప్యూటర్, స్కానర్, హార్డ్ డిస్కులు కుంభకోణానికి విని యోగించిన పరికరాలు స్వాధీ నం
- పలు జిల్లాలకు సంబంధించిన వివిధ శాఖల నకిలీ పత్రాలను సృష్టించిన నిందితులు
- జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్

# ప్రభుత్వ నకిలీ పత్రాలు, నకిలీ స్టాంపులు తయారు చేస్తున్న కుంభకోణం గుట్టురట్టు

ఆదిలాబాద్ బ్యూరో జూలై 5, (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ కు చెందిన లద్యే రాహుల్ కుమార్, లద్యే బద్రీ నాథ్ ఆదిలాబాద్ జిల్లాలో ప్ర భుత్వ పలు శాఖలకు సంబం ధించిన నకిలీ పత్రాలు, నకిలీ స్టాంపులు తయారుచేసే తం డ్రీ కొడుకుల పై జిల్లా పోలీస్ యంత్రాంగం పక్క సమాచారం తో దాడి చేసి ఆదిలాబాద్ ఒక టవ పట్ట ణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎ స్ తెలిపారు. శనివారం ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరాలను వెల్ల డించారు. లద్యే రాహుల్ కుమార్ గత కొన్ని నెలలుగా ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ శాఖలకు సంబంధించి నటువంటి పత్రాలను, స్టాంపులను



నకిలీ వి సృష్టించి ప్రజలను మోసం చేస్తున్న సందర్భంలో పక్కా సమాచారంతో గత రాత్రి ఇంటిపై దాడి చేసి పలు పత్రాలను, స్టాంపులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలి పారు. రెవెన్యూకు సంబంధం చిన సర్వే నెంబర్ 170 లోని ప్లాటు పత్రాలను మండల రెవెన్యూ అధికారి కేటాయించినట్లుగా పత్రాలను సృష్టించడం, మున్సిపాలిటీకి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ పత్రాలను సృ ష్టించడం, పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఆర్టీవో వా హన రిలీజ్ పత్రాన్ని సృష్టించ డం,ఆధార్ కార్డులను నకిలీవి సృష్టించడం, గ్రామ పంచాయ తీ కార్యాలయం నుండి బిల్డిం గ్ పర్మిషన్ లను సృష్టించడం, మున్సిపల్ కౌన్సిల్ ద్వారా 1991వ సంవత్సరంలో ఇతరు లకు కేటాయించి నట్టుగా ఉం డే నకిలీ ప్రొసీడింగ్ పత్రాలను సృష్టించడం, వివిధ హాస్పిటల్‌కి సంబంధించిన నకిలీ డాక్యు మెంట్లను, స్టాంపులను తయా రు చేసి ప్రభుత్వం ద్వారా లబ్ది ని పొందడం, నకిలీ బర్త్ సర్టిఫి కెట్లు, డెత్ సర్టిఫికెట్లను సృష్టిం చడం, ఆర్టీవో ద్వారా వెహికల్ రిలీజ్ సర్టిఫికెట్ల ను సృష్టిం చ డం, నకిలీ వివాహ సర్టిఫికెట్ల ను సృష్టించడం, మహాలక్ష్మి మాన్ పవర్ అండ్ ప్లేస్మెంట్స్ స ర్వీసెస్ ద్వారా నకిలీ ఉద్యోగ ని యామక పత్రాలు తయారు చేయడం జరిగిందని తెలిపారు. వీరి వద్ద నుండి నకిలీ స్టాంపులు, స్టాంపులకు తయారుచేసే రసాయనాలు, ఎక్స్రే పేపర్లు, స్టాంపుల పరికరాలు, కంప్యూ టర్, హార్డ్ డిస్కులు, వివిధ జిల్లాల్లో వివిధ శాఖలకు సంబం ధించినటువంటి తయారు చేసిన నకిలీ స్టాంపులు, అధికారుల సంతకాలతో కూడిన నకిలీ స్టాంపులు, నకిలీ పత్రాలు స్వా ధీనం చేసు కోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పత్రాలను సృష్టించి నిజమైన భూ యజ మానులకు నకిలీ యజ మాను లకు మధ్య గొడవలు వచ్చే విధంగా పత్రాలను సృష్టించడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్రాలు ద్వారా ప్రభుత్వ స్కీము లలో లబ్ధి పొందిన వారి వివరాలను సేకరించి అదే విధంగా ప్రభుత్వ స్థలాలను నకిలీ పత్రాలను సృష్టించి కబ్జా చేసిన వారి వివరాలను పట్టుకోవడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. డాక్యు మెంట్ రైటర్ ముసుగులో ఫేక్ పత్రాలను తీసుకున్న వీరిపై కఠి నమైన చర్యలు తీసుకో బడు తుందని హెచ్చరించారు. దర్యా ప్తులో పూర్తి వివరాలను విశ్లే షించి కుంభకోణంలో ఇతర వ్యక్తుల పాత్ర పై విశ్లేషణ జరు గుతుందని తెలిపారు. ఇలాం టి చర్యలకు పాల్పడే వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేసి ఫేక్ పత్రాల ద్వారా లబ్ది పొందిన వారి పై తగు చర్యలను తీసు కోబడ తాయని తెలిపారు. ఈ కుంభకోణం బట్టబయలులో కీలక పాత్ర పోషించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి.సునీల్‌కుమార్ ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి, వన్‌టౌన్ సీఐ బి.సునీల్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బురద రోడ్లతో ఇక్కట్లు

### నాయకులు పట్టించుకోవాలంటూ ప్రజల వేడుకోలు



**చెన్నూరు, జులై 05(ప్రజాజ్యోతి):** కోటపల్లి మండలంలోని పలు గ్రామాలు నాయకుల నిర్లక్ష్యం కారణంగా నేటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్షాకాల నేపథ్యంలో మండలంలోని సర్వాయిపేట, ఎసన్వాయి, ఎదగట్ల, పిన్నారం వంటి గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డు బురద మయం కాగా తీవ్ర అవస్థలు పడుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామాల్లో నేటికీ నాయకులు, అధికారులు బస్సు సౌకర్యం కూడా కల్పించకపోగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఎన్నికల వేళ ఓట్లు అడిగేందుకు మాత్రమే వచ్చే నాయకులు ఎన్నికల అనంతరం తమ గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా రోడ్లు, మౌలిక వసతులు లేక తాము పడుతున్న ఇబ్బందులను నాయకులు అధికారులు గమనించి, తమ గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఎస్‌బిఐ బ్రాంచ్ ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌కు వినతిపత్రం అందజేసిన యువజన సంఘం అధ్యక్షులు దుబ్బుల చంద్రశేఖర్



**బజార్ హత్నూర్, జులై 05(ప్రజాజ్యోతి):** బజార్ హత్నూర్ మండలంలోని అనేకమైన గిరిజన గ్రామాలతో కూడిన బజార్ హత్నూర్ మండల కేంద్రంలో నూతనంగా ఎస్‌బీఐ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని బజార్ హత్నూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కు బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షులు దుబ్బుల చంద్రశేఖర్ మరియు గ్రామస్తులు ఖాతాదారులు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితమే హైదరాబాద్ డీఎంకి లెటర్ పెట్టడం జరిగిందని త్వరలోనే ఎస్‌బీఐ వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సుకుమార్, సురేష్, చింటూ రాము శ్రీనివాస్ రమేష్ మల్లేష్ పాల్గొన్నారు.

## నీటి గుంటలో పడి ఇద్దరు చిన్నారుల మృతి



**ఆదిలాబాద్ బ్యూరో జులై 5, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా మావలలో విషాదం చోటు చేసుకుంది. సెలవు రోజు సరదాగా సైకిల్‌పై ఆడుకుంటున్న అక్కా తమ్ముళ్లు ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విశాదాన్ని నింపింది. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం మావలకు చెం దిన లంక స్వామి, గీత దంప తుల కూతురు వినూత్న (11) కొడుకు విధాత్ (8)లు సైకిల్ పై ఆడుకుంటుండగా ప్రమాద వశాత్తు వెంచర్ లోని నీటిలో నిండి ఉన్న గుంతలో పడి మృతి చెందారు. స్థానికుల సహా యంతో చిన్నారుల మృత దే హాలని వెలికి తీసిన పోలీసు లు మృతదేహాలను రిమ్స్ కు తరలించారు. ఇద్దరు పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు గుం డెలు పగిలిన రోదించిన తీరు అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది.

# హరితహారంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

### మండల వైస్ ప్రెసిడెంట్ రాజమౌళి



**బెల్లంపల్లి, జూలై 05(ప్రజాజ్యోతి):** పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ రాజమౌళి అన్నారు,శనివారం రోజున కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మ రావు పేట గ్రామపంచాయతీ పరిధిలో హరిత హారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఒక ప్రతిష్ఠాత్మక కార్యక్రమం. రాష్ట్రంలో పచ్చదనాన్ని, అటవీ విస్తీర్ణాన్ని పెంచడమే దీని ప్రధాన లక్ష్యం. 2015లో ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 24% అటవీ విస్తీర్ణాన్ని 33%కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.హరిత హారం లక్ష్యాలు పచ్చదనం పెంపు రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున మొక్కలు నాటడం ద్వారా అటవీ విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచడం.పర్యావరణ సమతుల్యత: పర్యావరణ సమతుల్యతను కాపాడటం మరియు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడం. చెట్లు కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకోవడం ద్వారా గ్రీన్‌హౌస్ వాయువుల తగ్గింపునకు దోహదపడతాయి. నేల మరియు నీటి సంరక్షణ: చెట్లు నేల కోతను తగ్గించి, నేల నాణ్యతను మెరుగుపరుస్తాయి. అలాగే, నీటిని నిలుపుకునే సామర్థ్యాన్ని పెంచి, భూగర్భ జలాలను వృద్ధి చేస్తాయి. **జీవవైవిధ్యం:** పచ్చదనాన్ని పెంచడం ద్వారా వివిధ రకాల వృక్ష, జంతు జాతులకు ఆవాసాన్ని కల్పించి జీవవైవిధ్యాన్ని కాపాడటం ప్రజల భాగస్వామ్యం ,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కూడా క్రియాశీలకంగా పాల్గొనాలి. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని తెలపడం జరిగింది,ఈ కార్యక్రమంలో కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజమౌళి మరియు సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి తిరుపతిరెడ్డి ధర్మరావుపేట విలేజ్ ప్రెసిడెంట్ పవయ్య ధర్మారావుపేట సెక్రెటరీ మరియు సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతిక వ్యవసాయ విజ్ఞానాన్ని ప్రతి రైతుకు అందిం చేందుకు కృషి

### బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 5, (ప్రజాజ్యోతి):** బోథ్ నియోజకవర్గంలోని రైతు లందరికీ వ్యవసాయం, ఉద్యా నవన పంటల, మత్స్య, పట్టు పురుగుల, సూక్ష్మ నీటి పారుదల, భూసార పరీక్షలు, యంత్రా లక్ష్మి లాంటి ప్రభుత్వ కార్యక్ర మాలను చిట్ట చివరి రైతు వరకు తీసుకెళ్తామని శాస్త్ర సాంకేతిక రంగాలతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చే స్తానని అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ (ఆత్మ ), బోథ్ బ్లాక్ ఫార్మర్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యా దవ్ అన్నారు.ఈ కమిటీలో బోథ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి బందారి సుశీల/అశోక్- పిప్పల్దరి, సుద్దుల లక్ష్మి/స్వామి- కుచులా పూర్, కొట్టాల సంగీత/గంగా రెడ్డి- పొచ్చేర, గడ్డల నారా యణ-కన్గుట్ట, కస్తూరి శ్రీకాంత్- భోథ్, మదావి గంగారాం- రేండ్ల పల్లి, షేక్ అబూద్-దేరా-దేమ్మి, మహమ్మద్ రహీముద్దీన్-భోథ్ సోనాల, బజార్హత్నూర్, నేరడి గొండ మండలాల నుంచి మొ త్తం 25 మందితో కూడిన కమి టీ రెండు సంవత్సరాల కాలప రిమితితో వీరందరూ పనిచేస్తా రని, నూతన ఆత్మ కమిటీ ని యామకానికి కృషిచేసిన బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గ జేందర్ కి, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు కి, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ జూ పల్లి కృష్ణారావు కి, బోథ్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి కి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆదివాసి సంఘాల ఆధ్వర్యం లో ఉద్యమ కార్యాచణ ప్రకటన

### జీవో నం 49నూ రద్దు చేయడ మే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణ



**ఆదిలాబాద్ బ్యూరో జులై 5, (ప్రజా జ్యోతి):** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కుంరం భీం ఆదివాసి భవన్‌లో శనివారం జరిగిన ఆదివాసి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో జీవో నం 49 నూ రద్దు చేయుడం పై సుదీర్ఘం గా చర్చించి భవిష్యత్తు ఉద్య మ కార్యాచరణ ప్రణాళికను ఆ దివాసి సంఘ నాయకులు సి ద్ధం చేశారు. నేటి నుంచీ (6 నుంచి) 13 వరకు ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామంలో గ్రా మ సభ సమావేశాలు నిర్వ హించి జీవో నం 49 గురించీ అవగాహన కల్పించాలని, 14 (సోమవారం )న ప్రతి మం డల కేంద్రములోని తహసిల్దార్ కార్యాలయం లో, ఫారెస్ట్ రేం జ్ ఆఫీస్ లో ధర్నా నిర్వహించి తీర్మానాల జీరాక్స్ లను సమర్పించాలని, 21 (సోమవారం)న ఉమ్మడి జిల్లాలలో అన్ని మండలాలను జిల్లా కేంద్రాల ను సంపూర్ణ బంద్ నిర్వహిం చాలని, ఈ నెల 28 (సోమవా రం)న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద మహా ధ ర్నా కార్యక్రమం నిర్వహించాల ని నిర్ణయం తీసుకున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నుం చి ఎలాంటి స్పందన లభించ ని పక్షంలో తదుపరి కార్యాచర ణను ఈ కార్యక్రమాల అనంత రం ప్రకటిస్తామని ఆదివాసి సం ఘాల నాయకులు తెలిపారు.

# కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు మెగా జాబ్ మేళా

**ఆదిలాబాద్ బ్యూరో జులై 5, (ప్రజా జ్యోతి):** హెచ్ సి ఎల్ టెక్ బీ జిల్లాలో జూలై 11 న శుక్రవారం రోజున సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. జిల్లాలో హెచ్ సి ఎల్ టెక్నా ల జీ వారు నిర్వహిస్తున్న టెక్ బీ ప్రోగ్రాం కొరకు 2024, 2025 సంవత్సరం ఎంపిసి, ఎం ఈసి, సిఈసి, బైపిసి వొకేషనల్ కం ప్యూటర్స్ లో ఇంటర్ పూర్తి చే సుకున్న వారు జూలై 11 న శుక్రవారం ఉదయం 9 గంట లకు తెలంగాణ గిరిజన సంక్షే మ జూనియర్ కళాశాల బాలు ర ఆదిలాబాద్ లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జి ల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ రాజార్షి షా తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో 40 కి పైగా వి ద్యార్థులు హెచ్ సి ఎల్ టెక్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డా రు.



దీనిలో భాగంగా జూలై 11న జిల్లా లోని అర్హత గల ప్ర తి ఒక్క విద్యార్థినీ,విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వి నియోగపరుచుకోవాలని, జిల్లా ఇంటర్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్, హెచ్ సి ఎల్ ప్రతినిధి రాజేష్ కుమార్ తెలి పారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్ర భుత్వ రంగ ప్రవేట్ కళాశాలలో ఎం పి సి, ఎం ఈసి, సిఈసి/వొకేషనల్ కం ప్యూటర్స్ లో 75% ఓవరాల్ గాను, 60% మ్యాతమాటిక్స్ (గణితం) లో మార్కులు పొంది అర్హులైన అభ్యర్థులు తమ పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, ఇంట ర్మీడియట్ 2025 సర్టిఫికెట్ నకలు,ఆధార్ కార్డు నకలు, ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కో రారు. పూర్తి వివరాలకు ఈ క్రిం ది హెచ్.సి. ఎల్. ప్రతినిది సె ల్ఫోన్ నెంబర్ ను 8074065 803 /7981834205. సంప్ర దించాలని పేర్కొన్నారు.

# చదువుకు చేయూత

- హెూంగార్డు కుమార్తెకు 20 వేల ఆర్థిక సహాయం
- ఐఐటీలో సీటు సాధించిన హెూంగార్డు పునరాం కుమార్తె వైష్ణవి
- చదువులో ఉత్తమ ప్రతిభ కన బరిచి తల్లిదండ్రులు, జిల్లా పో లీసు కీర్తి స్థాయిని పెం పొందిం చాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 5, (ప్రజా జ్యోతి):** ఉన్నత లక్ష్యాలను ఏర్పరచు కొని వాటిని సాధించి జిల్లా, తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలి పారు. ఇటీవలే ఐఐటీ అడ్వా న్స్ లో దేశంలోనే 1581 ర్యాం కును సాధించి ఐఐటి ముంబై లో జియో ఫిజిక్స్ కోర్సులో సీ టును సంపాదించిన ఆదిలా బాద్ జిల్లా హెూంగార్డు పునరా మ్ కుమార్తె వైష్ణవి ని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. అందులో భాగంగానే శనివా రం జిల్లా పోలీసు కార్యాల యానికి హెూంగార్డు ను వారి కు మార్తెను ప్రత్యేకంగా ఆహ్వానిం చి చదువుకు వెళ్తున్న సమ యంలో 20,000 ఆర్థిక సహా యాన్ని ప్రత్యేకంగా ఖర్చుల ని మిత్తం అందజేశారు. ఐఐటీ లో విద్యనభ్యసించి ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశానికి జిల్లాకు గర్వ కారణంగా ఎదగాలని సూచిం చారు. అందజేసిన ఆర్థిక సహా యాన్ని చదువు అభివృద్ధి చెం దేలా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సూపరిండెంట్ సులోచన, సీసీ కొండరాజు, పోలీస్ అసోసి యేషన్ అధ్యక్షుడు పెంచ ల వెంకటేశ్వర్లు, వామన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఆలయ పునర్నిర్మాణం చేపట్టకపోతే నిరాహారదీక్ష కు దిగుతా

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 5 ,( ప్రజాజ్యోతి ):** బాసర ఆలయం పునర్నిర్మాణం చేపట్టకపోతే వచ్చే దసరా, దీపావళి సమయం లో ప్రభుత్వ తీరు పై నిరహరదీక్షకు దిగుతానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హెచ్చరించారు.బాసర తహసీల్దార్ కార్యాలయం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన సందర్భంగా మీడియా తో మాట్లాడారు. బాసర ఆలయ అభివృద్ధి పై అప్పటి,ఇప్పటి ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయన్నారు. వెనక్కి మళ్ళిన 42 కోట్ల నిధులను సత్వరం ఇవ్వాలని లేని పక్షం లో ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. గతం లో ఆడెల్లికి, బాసర ఆలయానికి ఒక్కో దానికి 50 కోట్లు నిధులిస్తే.అక్కడ పనులు జరిగాయాని, ఇక్కడ గత పాలకుల నిర్లక్ష్య ధోరణి వల్ల నిధులు వెనక్కి వెళ్ళాయన్నారు. 2027 లో గోదావరి పుష్కరాలు వస్తున్న తరుణంలో వెనక్కి మళ్ళిన 42 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కుంటాలలో మొక్కలు నాటిన అధ్యాపకులు

**కుంటాల, జూలై 05 (ప్రజాజ్యోతి):** శనివారం రోజున కుంటాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఇంటర్మీడియట్ బోర్డు వారు ఇచ్చిన ప్లాంటేషన్ లక్ష్యంలో భాగంగా కళాశాల కు 220 మొక్కలు నాటాలని ఆదేశించిన మేరకు ఈ రోజు కళాశాలలో 16 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తుకారాం ఇంచార్జీ ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపకులు బండారి గజేందర్, ఉమేష్, రమ్య, ముత్యం, చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిది





### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 5 ( ప్రజాజ్యోతి ):** వనమహెూత్సవాన్ని పురస్కరించుకుని సారంగాపూర్ మండలంలోని చించోలి గ్రామ పంచాయతీలో శనివారం సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఇతర అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, మొక్కలు నాటడమే కాక, వాటిని పరిరక్షించడంలోనూ ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ లక్ష్మీకాంతం, ఇతర అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందుల దాడిలో రైతుకు తీవ్రంగా గాయాలు

### ఆసుపత్రిలో చికిత్స






**ఇచ్చోడ రూరల్, జూలై 5, (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని దేవులనాయక్ తండా గ్రామానికి చెందిన రైతు రాథోడ్ గంభీర్ సింగ్ అడవి పందులు దాడి చేశాయి. ఈ దాడిలో ఆ గిరిజన రైతు తీ వ్రంగా గాయపడ్డారు. శుక్రవా రం సాయంత్రం 5:30 గంటల సమయంలో తన వ్యవసాయ చేనులో పని చేస్తున్న గంభీర్ సింగ్‌పై అడవిలోనుండి వచ్చి న పందుల గుంపు ఒక్కసారిగా దాడి చేశాయి. ఆ సమయంలో తప్పించుకోవడానికి ఆయన ప రుగెత్తగా, బండపై జారి పడిపో యి తలపై బలమైన గాయాల య్యాయి. తలపై 13 కుట్లు ప డినట్లు వైద్యులు తెలిపారు. శరీరం నిండా గాయాలుగా, రక్త స్రావంతో బాధపడుతున్న ఆ యనను స్థానికులు వెంటనే ఆదిలా బాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.వైద్య పరీక్షలలో మెడలోని నరాలు దెబ్బతిన్న ట్లు వెల్లడవగా, ప్రస్తుతం ఆయ నకు విశ్రాంతి అవసరమని వై ద్యులు సూచించారు. గంభీర్ సింగ్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై గంభీర్ సింగ్ మా ట్లాడుతూ, “పందుల దాడి వల్ల నాకు శారీరకంగా గాయా లే కాదు, ఆర్థికంగా కూడా భారీ నష్టం జరిగిందని, ప్రభుత్వం తరఫున చికిత్స కోసం సహా యం అందించాలని అటవీ శాఖను కోరుతున్నాను” అని విన్నవించారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన బిజెపి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి



**బెల్లంపల్లి, జూలై 05(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ11 సంవత్సరాలు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం రోజున బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దారా కళ్యాణి ఆధ్వర్యంలో బజార్ ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చాజిల్లా అధ్యక్షులకు కోడి రమేష్ అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్ పాల్గొన్నారు . ప్రతి షాప్‌ను సందర్శిస్తూ వ్యాపారులు, స్థానిక ప్రజలను కలుస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత 11 సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమానికి తీసుకొచ్చిన పథకాలు, దేశ అభివృద్ధి కోసం తీసుకున్న కీలక నిర్ణయాల గురించి తెలియ జేస్తూ ప్రకారం నిర్వహించడం జరిగింది ,ఈ కారక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రవణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కునురాజుల అరవింద్,యర్రోజు శ్రీనివాస్, దూది ప్రకాష్, పుల్లూరి రాము , కోధాటి కళావతి, పుల్లె ప్రశాంత్, గంపల చంద్రమౌళి, జీధుల రాములు, తోటపల్లి ఓం సాయి వేల్పుల రాజయ్య పాల్గొన్నారు.



# ప్రతి పోలీసుకు క్రమశిక్షణ, సమయపాలన తప్పని సరి



- ప్రతి ఒక్కరూ యూనిఫామ్ కు ఉన్న గౌరవాన్ని పెంచే విధంగా విధులను నిర్వర్తించాలి
- సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ, శారీరక దృఢ త్వాన్ని కలిగి ఉండాలి
- చట్టం అందరికీ ఒకేలా ఉంటుం ది, చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే
- విధులలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించ వద్దు
- ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ పరేడ్
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో జులై 5, (ప్రజా జ్యోతి):** సిబ్బంది ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రతి రోజు వ్యాయామం నిర్వహిస్తూ శారీరక దృఢత్వాన్ని కలిగి ఉం డాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఉద్బోధించారు. శని వారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన పరేడ్ లో జిల్లా ఎస్పీ ఐపీఎస్ పాల్గొని సిబ్బంది సూచనలు చేశారు. ముఖ్యం గా సిబ్బంది ప్రతిరోజు వ్యాయ మం చేయాలని ప్రతి వరం శని వారం నిర్వహించే పరేడ్ లో పాల్గొని పోలీసు నిర్వహించే క వాతునందు పరిపూర్ణత చెం దాలని సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉం డాలని విధుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించ వద్దని సూ చించారు. ముఖ్యంగా సిబ్బంది ఇతరులకు షూరిటీ (లోన్ లో హామీ) ఇచ్చే సమయంలో సరై న వారికి ఇవ్వాలని లేని పక్షం లో ఇబ్బందులను ఎదుర్కోవా ల్సి వస్తుందని తెలిపారు. చ ట్టం ప్రతి ఒక్కరికి సమానమని అందరికీ ఒకేలా వ్యవహరిస్తుందని, ఎలాంటి చట్ట వ్యతిరే క కార్యకలాపాలు కానీ పాల్గొ న్నట్లయితే వారికి మినహా యింపులు ఉండవని హెచ్చరిం చారు. విధులను నిర్వర్తిస్తున్న క్రమంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. శనివారం పరేడ్ లో జిల్లాలోని అన్ని పోలీసు కార్యా ల యాలలో , ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో పరేడ్ నిర్వహించ డం జరిగిందని తెలిపారు. ఈ పరేడ్ నందు పోలీసులకు సం బంధించినటువంటి లాఠీ డ్రిల్, ఆమ్స్ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లాం టివి సిబ్బందికి శిక్షణను అంద జేస్తారు. 50 సంవత్సర ముల పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా యోగ నిర్వహించడం జరిగిం దని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్ర శేఖర్, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.





# నూరు శాతం బొగ్గు రవాణా సాధించిన సింగరేణి




- ఈ నెలలో కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ కు భూమి పూజ
- ఓసీ గనుల నుండి నిరాటంకంగా బొగ్గు ఉత్పత్తి సాధించాలి
- భూగర్భ గనులలో ఉత్పత్తిని గణనీయంగా పెంచాలి
- ఏరియా జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం

**రామకృష్ణాపూర్, జులై 05(ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బొగ్గు రవాణాలో 100 శాతం, బొగ్గు ఉత్పత్తిలో 99 శాతం లక్ష్యాలను సాధించడం పై సీఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటించారు. ఏప్రిల్ నుండి జూన్ వరకు బొగ్గు రవాణా లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 103 శాతం తో కంపెనీ 166 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది. అలాగే బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 99 శాతం తో కంపెనీ 159.9 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి సాధించింది. శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ నుంచి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సంస్థ డైరెక్టర్లతో, అన్ని ఏరియాల్లోని జీఎంలతో త్రైమాసిక ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో కూడా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి కుంటు పడకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జులై నెలకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కోసం రోజుకు 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ ఏరియా ప్రగతిపై సంబంధిత ఏరియా జీఎంతో సమీక్షించారు. ఉత్పత్తికి అవరో ధంగా ఉన్న అంశాల పైన ఆయన అప్పటి కప్పుడే ఆదేశాలు జారీ చేశారు. కాగా కొత్తగూడెంలో అన్ని అనుమతులు మంజూరైన వీకే ఓపెన్ కాస్ట్ గని భూమి పూజ కార్యక్రమాన్ని ఈ నెలాఖరులో నిర్వహించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇల్లందు జేకే కోల్ మైన్, గోలేటి కోల్ మైన్ కు సంబంధించిన పర్యావరణ, అటవీ శాఖ అనుమతులకు సంబంధించి ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు తీసుకుంటున్న చర్యలపై నిశితంగా చర్చించారు. వినియోగదారులకు ఇస్తామన్న గ్రేడ్ బొగ్గును సరఫరా చేయడానికి ప్రతీ ఏరియాలో సిహెచ్ పి లలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. రక్షణకు సంబంధించి ప్రతీ గనిలో రక్షణ ఆడిట్లను నిర్వహించాలని, రక్షణ లోపాలు లేకుండా సవరించాలని ఆయన సేఫ్టీ విభాగం వారిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ లో ప్రారంభమైన బొగ్గు ఉత్పత్తి పై కూడా ఆయన సమీక్షించారు. అక్కడ ఉత్పత్తి అవుతున్న బొగ్గును సమీపంలోని చండిపడా రైల్వే సైడింగ్ కు రవాణా చేయడానికి తగు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం),ఎల్.వి సూర్యనారాయణ (ఆపరేషన్స్ ),కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ ), గౌతమ్ పొట్రు(పా), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, అడ్వైజర్ (ఫారెస్ట్రీ) మోహన్ పరిగెన్, జీఎం (సి పి పి) ఏ.మనోహర్, కార్పొరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# పోడు రైతుల జోలికి వస్తే ఎంతకైనా తెగిస్తాం

- అమాయకులను ఇబ్బందులు పెడితే సహించబోము
- కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యా క అందరికీ పోడు పట్టాలు అం ది స్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి మాను కోవాలి
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఇచ్చోడ రూరల్, జులై 5, (ప్రజాజ్యోతి):** కోడు రైతుల జోలికి వస్తే ఎంత కైనా తెగిస్తామని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హెచ్చరించారు. అమాయక రైతులను ఇ బ్బందులు పెడితే ఏమాత్రం సహించబోమని హెచ్చరిస్తూ ఎమ్మెల్యే స్వయంగా రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగి అటవీ అధికారులను వెనక్కిపంపారు. మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అందరికీ పోడు పట్టాలు అందిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చు కోవాలని, అధికారులు మాట్లాడే పద్ధతిని సైతం మార్చుకోవాలని అన్నారు. వెంటనే అందరికీ పోడు పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చొడ మండలంలోని కేశవ్‌పట్నం, బాబ్జిపెట్ పోడు రైతులను అటవీ అధికారులు గత కొన్ని రోజులుగా ఇబ్బందులు పెడుతున్న విషయం రైతులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దృష్టికి తీసుకెళ్లారు. శనివారం బాబ్జిపెట్ వద్ద ఎమ్మెల్యే అనిల్ జాధవ్ స్వయంగా రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. రైతుల రోధనను విని వచ్చేది మన కేసీఆర్ ప్రభుత్వమేనని, అందరికి పోడు పట్టాలు అందిస్తామని అన్నారు. అటవీ అధికారులతో మాట్లాడుతూ పోడు రైతులను ఇబ్బందులు పెడితే సహించ బోమని, అవసరమైతే రైతుల కోసం ఎంతకైనా తెగిస్తామని అన్నారు. వెంటనే రైతులను ఇబ్బందులు పెట్టడం మానేసి వెనక్కి వెళ్లిపోవాలని, మం దలించారు. అటవీ అధికారు లు వినని యెడల రోడ్డు పైనే ఎమ్మెల్యే బైఠాయించారు. ఆందో ళన చేపట్టారు. అటవీ అధికా రులు వెళ్లి పోయేవరకు జరిగే ది లేదంటూ రోడ్డు పైనే బైఠా యించారు. అనంతరం అధికారులను వెనక్కి పంపారు. తమ కోసం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేసిన ఎమ్మెల్యేపై పోడు రైతులు హర్షం వ్యక్తం చేశారు.